క్లుప్తంగా

గడప గడపకు మన ప్రభుత్వం రేపు

పెద్దపంజాణి: మండలంలోని తుర్లపల్లి సచివాలయ పరిధిలో 18వ తేదీ మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే డా. వెంకటేగౌడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి తెలిపారు. తుర్లపల్లి, టి.కొత్తూరు, గుమ్మరాజుపల్లి, మల్లసముద్రం, నగిరేపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటిస్తారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సేవలకు అవార్డు



అవార్డు అందుకుంటున్న హరిప్రసాద్

పెద్దపంజాణి: ఉపాధ్యాయ వృత్తిలో విశిష్టసేవలు అందించిన కొత్తముద్దేపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు హరిప్రసాద్‌కు మహాత్మా జ్యోతిరావు పూలే ఎక్సలెన్స్ అవార్డు–2023కి ఎంపికయ్యారు. ఆదివారం తిరుపతిలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణంలో హైకోర్టు సీజే, డీఈఓ శేఖర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ఎంఈఓ హేమలత, సహచర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

సదుం: స్థానిక ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాల్లో ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. 255 మంది విద్యార్థులకు 232 మంది హాజరైనట్టు పరిశీలకురాలు, జిల్లా బీసీ సంక్షేమశాఖ సమన్వయకర్త రాజ్యలక్ష్మి తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ కన్వీనర్, ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

దళితులపై దాడులు తగవు



నిరసన తెలుపుతున్న నేతలు

పలమనేరు: జిల్లాలో దళితులపై దాడులు తగవని వ్యవసాయ కార్మికుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎంబీటీ రోడ్డులో వారు ఆదివారం నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఫ్లెక్సీలను తొలగించడం, దళితులపై దాడులు చేయడంపై ప్రభుత్వం బాధ్యతగా భావించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నేతలు ఓబుల్‌రాజు, ఈశ్వర్, సురేంద్ర పాల్గొన్నారు.

సిమెంట్ బ్రిక్స్ సంఘం నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గం

పలమనేరు: పలమనేరు పట్టణ నూతన సిమెంట్ బ్రిక్స్ కార్యవర్గ ఎంపిక ఆదివారం స్థానిక ఆసంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడిగా కుమార్, ఉపాధ్యక్షుడిగా నవాబ్‌బాబు, కార్యదర్శులుగా జగదీష్, సంతోష్‌రెడ్డి, కోశాధికారిగా నరేష్, కార్యవర్గ సభ్యులుగా వినాయకం, తమీమ్, చౌడేపల్లి ప్రకాష్ జయ, రమేష్, శ్రీనివాసులు, సురేష్ ఎంపికయ్యారు.

నేడు చంద్రమౌళి వర్ధంతి

శాంతిపురం: దివంగత వైఎస్సార్‌సీపీ నేత డాక్టర్ చంద్రమౌళి వర్ధంతి కార్యక్రమాలను సోమవారం నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి తెలిపారు. స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు నివాళి, ఇతర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అనంతరం త్వరలో జరగనున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన ఏర్పాట్లపై మండల సచివాలయంలో సమావేశం ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

చదరంగం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



చందరంగం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలో ఆదివారం ఆల్ చిత్తూరు చెస్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ చదరంగం పోటీలు నిర్వహించింది. అండర్–17 బాలుర విభాగంలో విన్నర్స్, రన్నర్స్‌గా లక్షిత్‌కుమార్, లోహిత్ కుమార్, బాలికల విభాగంలో వర్షిణి, కౌసర్ విన్నర్స్, రన్నర్‌గా నిలిచారని అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్ తెలిపారు. విజేతలు ఈ నెల 20న కృష్ణా జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

సంక్షేమ పాలన జగనన్నకే సాధ్యం



అయ్యావాండ్లపల్లెలో కరపత్రాలను అందజేస్తున్న పోకల అశోక్‌కుమార్

పులిచెర్ల(కల్లూరు): రాష్ట్రంలో సంక్షేమ పాలన, అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని, ఆయన జనరంజక పాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని టీటీడీ పాలకమండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్ తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని వెంకటదాసరపల్లె, అయ్యావాండ్లపల్లె, దిగువ పోకలవారిపల్లె పంచాయతీలలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరూ వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను ఆశీర్వదించాలని అన్నారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, ముర్వత్‌బాషా, ఎంపీటీసీ పోకలచంద్ర, నాథమునిరెడ్డి, దామోదర్, ద్వారక, శ్రీనివాసులు, గంగయ్య, వెంకటరెడ్డెప్ప, లక్ష్మయ్య, క్రిష్ణమూర్తి, కలాం పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

పుంగనూరు: ఆదివారం రహమత్‌నగర్‌లో రాయలసీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దిన్‌షరీఫ్ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు, కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే కొత్తపేటలో మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, ఉబేదుల్లా కాంపౌండులో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము నిర్వహించారు. వార్డులలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి జయకృష్ణ, కౌన్సిలర్ జయభారతి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి మహబూబ్‌బాషా, కౌన్సిలర్ సాజిదా, క్షత్రియ సంఘ నాయకుడు లక్ష్మణ్‌రాజు, కౌన్సిలర్లు మమతరాణి, అర్షద్‌అలి, కిజర్‌ఖాన్, సాజిదాబేగం, రెడ్డెమ్మ, త్యాగరాజు, జెపి.యాదవ్, నరసింహులు వారివారి వార్డులలో కరపత్రాలు పంపిణీ చేసి స్టిక్కర్లు అంటించారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: చిచ్చిలివారిపల్లె పంచాయతీలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రయాన్ని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ శ్రేణులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: మండలంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొని ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. వారి అనుమతితో స్టిక్కర్లను అతికించారు. కమ్మపాళ్యం సచివాలయ పరిధిలోని దాసనంపల్లిలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి సుహేబ్, ఎంపీటీసీ సరస్వతి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

కుప్పంలో..

కుప్పంరూరల్: చందం, నూలుకుంట, ఎన్.కొత్తపల్లి, గరిగచీనేపల్లి, కంగుంది పంచాయతీల్లో సింగిల్ విండో చైర్మన్ తిమ్మోజీగౌడు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కుమారస్వామి, మదన్‌కుమార్ పాల్గొన్నారు.

రామకుప్పం: మండలంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, స్థానిక నేతలు కార్యక్రమం నిర్వహించారు.

పలమనేరులో..

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీలో వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, నేతలు జాఫర్, సల్మా భారతి శ్యామ్, గోపాల్‌రెడ్డి, శాంతి రమేష్, ఎస్టీ మహ్మద్ షరీఫ్ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్నారు. టి.వడ్డూరు సచివాలయ పరిధిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మునస్వామి, కొలమాసనపల్లిలో మనోజ్ పాల్గొన్నారు.

సోమలలో..

సోమల: చిన్న సోమల, ముంద్రీవారిపల్లెలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు ఐలా సూరి, తాతమల్లయ్య, శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ ప్రభాకర, చక్రపాణి, ఆటోప్రసాద్, సుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, సాంబయ్య, శ్రీరాములు, గౌస్‌పీర్, వార్డు సభ్యుడు వెంకటరమణ పాల్గొన్నారు.



పలమనేరులో..



చిన్న సోమలలో..



పుంగనూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నేతలు



పుంగనూరులో స్టిక్కర్లు అంటిస్తున్న నేతలు



పుంగనూరులో కరపత్రాల పంపిణీ



చిచ్చిలివారిపల్లెలో..



దాసనంపల్లిలో..



కుప్పం: కొత్తయిండ్లలో..



రామకుప్పంలో కరపత్రాల పంపిణీ

ఇఫ్తార్ విందు



రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు, లోకసభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి ఆదివారం పట్టణంలోని షాదిమహాల్‌లో ముస్లింలతో ఇఫ్తార్‌విందులో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు ఫక్రుద్దిన్‌షరీఫ్, ఎంఎస్.సలీం, ఖాదర్, ఇర్ఫాన్, మస్తాన్, షామీర్, సలీం పాల్గొన్నారు.

– పుంగనూరు

ప్రజల సంక్షేమమే లక్ష్యం



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

–పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంగవరం: రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే వెంకటేగౌడ పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మామడుగు సచివాలయ పరిధిలో చౌడిరెడ్డిపల్లి, కురప్పల్లి, బత్తనపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకి పార్టీ శ్రేణులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి గడపకూ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు. సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ ఫలాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో సంక్షేమ కాంతులు నింపిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ ప్రభుత్వంలో పనిచేస్తున్న తామందరం ఎమ్మెల్యేలుగా కాకుండా ప్రజాశ్రామికులుగా పనిచేస్తున్నట్టు చెప్పారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలతో రాష్ట్రాన్ని దోచుకుతిన్నది గత పాలకులైతే, సచివాలయ వ్యవస్థ, గ్రామ వలంటీర్ల ద్వారా పార్టీలకతీతంగా అందరికీ నేరుగా పథకాలు అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ పూర్తిగా భూస్థాపితం కావడం ఖాయమన్నారు. అర్హులందరికీ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలందరూ రుణపడి ఉంటారన్నారు. మండల పార్టీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి, సర్పంచ్ పార్వతమ్మ, ఎంపీటీసీ సూరిబాబు, నేతలు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, చలపతిరెడ్డి, వినోద్‌రెడ్డి, బైరెడ్డి పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

కోలాహలంగా కామిదొడ్డి గంగమ్మ జాతర

బైరెడ్డిపల్లె: పెద్దచల్లారగుంట పంచాయతీ పరిధిలోని కామిదొడ్డి గంగమ్మ జాతర శనివారం రాత్రి కోలాహలంగా నిర్వహించారు. గ్రామ పొలిమేరల్లో నుంచి గంగమ్మ శిరస్సును గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తూ ఆదివారం ఉదయం ఆలయం వద్ద ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడ, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు పాల్గొన్నారు.

యజ్ఞ పూజల్లో మంత్రి పెద్దిరెడ్డి



యజ్ఞ పూజల్లో మంత్రి పెద్దిరెడ్డి

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్లలో జరుగుతున్న మహాభారత యజ్ఞ పూజల్లో ఆదివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. టీటీడీ పాలక మండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరి, ఎంపీటీసీ పోకలచంద్ర, నాథమునిరెడ్డి, సర్పంచ్ రాణెమ్మ పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మ సేవలో ఎమ్మెల్సీ భరత్



అమ్మవారి సేవలో ఎమ్మెల్సీ భరత్ దంపతులు

చౌడేపల్లె: బోయకొండ గంగమ్మను చిత్తూరు ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భరత్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండేలా కరుణించాలని కోరుతూ పూజలు చేశామని తెలిపారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు. ఆయన వెంట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మిద్దెంటి శంకర్ నారాయణ ఉన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ



తోఫా పంపిణీ చేస్తున్న హాఫీజ్, అలీమ్

పుంగనూరు: పట్టణంలోని వాహిద్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 150 మంది ముస్లిం కుటుంబాలకు ఆదివారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు హాఫీజ్, అబ్దుల్‌అలీమ్, మహ్మద్‌ఏజాస్ కలిసి ఒక్కొక్క కుటుంబానికి రూ.750 విలువ చేసే వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఇబ్రహింసాహెబ్, ఎస్‌కేపీ.ఖాజా, సలీం, మహ్మద్ ఫైరోజ్, షఫివుల్లాఖాన్, రియాజ్ అహ్మద్‌అలి, సజ్జాద్ పాల్గొన్నారు.

సాంఘిక దురాచారాలను నిర్మూలిద్దాం



మాట్లాడుతున్న తులసీనాథం నాయుడు

పలమనేరు: కందుకూరి స్ఫూర్తితో సాంఘిక దురాచారాల నిర్మూలకు కృషిచేద్దామని, మూఢ నమ్మకాలను తరిమికొడదామని స్థానిక తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసీనాథం నాయుడు సూచించారు. స్థానిక కళామందిరంలో కందుకూరి వీరేశలింగం జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సమితి సభ్యులు పుష్ప, శివశంకర్ రెడ్డి, నరేంద్ర, గిరిధర్ పాల్గొన్నారు.

మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయం

చౌడేపల్లె: బోయకొండలో మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. బోయకొండ గంగాపురంలో రూ.83 లక్షలతో నూతనంగా మటన్ కటింగ్ షెడ్డు నిర్మాణానికి ఆదివారం ఆయన భూమిపూజ చేశారు. బోయకొండకు వచ్చే యాత్రికులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలనే ధ్యేయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పెద్దిరెడ్డి తెలిపారు. భక్తుల సౌకర్యార్థం గంగాపురంలో ఒకే ప్రాంతంలో విశాలమైన ప్రదేశంలో మటన్, చికెన్ కటింగ్ షెడ్డు ఏర్పాటుచేసి అతి తక్కువ ఖర్చుతో భక్తులకు సేవలందించేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. యాత్రికుల రద్దీను దృష్టిలో ఉంచుకుని అద్దె వసతి గృహాలు, వంట శాలలు మరిన్ని ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గోశాలను సందర్శించారు. ఆయన వెంట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మిద్దెంటి శంకర్‌నారాయణ, పాల ఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లడ్డూ రమణ, ఈఓ చంద్రమౌళి, వీఆర్వో రాజన్న, నేతలు సోమల మల్లికార్జునరెడ్డి, సురేంద్రరెడ్డి, డిష్ సూరి, సిబ్బంది సురేంద్రరెడ్డి, రత్నారెడ్డి, సుధాకర్‌రెడ్డి ఉన్నారు.



భూమిపూజ చేస్తున్న రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు..

ఆలయం వద్ద ఎంఆర్పీ ధరలకంటే అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈఓ చంద్రమౌళి హెచ్చరించారు.

జాగ్రత్తలు పాటించండి



అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు

పుంగనూరు: ప్రతి కుటుంబంలోనూ మహిళలు గ్యాస్‌ను వినియోగించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు. ఆదివారం మూడవ రోజు పట్టణంలోని వనమలదిన్నె రోడ్డు, ఎస్ఎస్.పేట, రాంనగర్ కాలనీలలో మహిళలకు గ్యాస్ వినియోగంపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. అత్యవసర సమయాల్లో 08581–253101 లేదా 101కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

కుప్పంరూరల్: వేసవిలో అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం డి.కె.పల్లిలో అగ్నిప్రమాదాలు, గ్యాస్ సిలెండర్ల ప్రమాదాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఫైర్ సిబ్బంది రామ్మూర్తి పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ల ప్రమాదాలపై అవగాహన

పలమనేరు: కూర్మాయి గ్రామంలో స్థానిక అగ్నిమాపక శాఖ సిబ్బంది గ్యాస్ సిలిండర్ల ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను గ్రామస్థులకు పంపిణీ చేశారు. ఫైర్ ఆఫీసర్ మనోహరన్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది



కూర్మాయి గ్రామంలో..

చురుగ్గా ఆలయ నిర్మాణ పనులు

పులిచెర్ల(కల్లూరు): మంగళంపేటలో వెలసిన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని టీటీడీ స్వాధీనం చేసుకుంది. పాత ఆలయాన్ని తొలగించి ఆస్థానంలో కొత్త ఆలయ నిర్మాణానికి టీటీడీ రూ.1.98కోట్లు మంజూరు చేసింది. ఆదివారం పోకల అశోక్‌కుమార్ ఆలయనిర్మాణ పనులను పరిశీలించారు. అక్కడ పనిచేసే సిబ్బందికి ఇకపై టీటీడీ సౌకర్యమైన వేతనాలను చెల్లిస్తుందన్నారు. అనంతరం ఆయన పూజల్లో పాల్గొన్నారు. సర్పంచ్ మధు, నాగరాజప్రసాద్, రాయల్‌మోహన్, ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.



ఆలయ పనులను పరిశీస్తున్న పోకల